పత్రికాప్రకటన కాకినాడ, నవంబర్ 27, 2017.

మీ-కోసం ప్రజావాణిలో అర్జీదారులు అందచేసే సమస్యలను సత్వర పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం నాడు కలక్టరేట్ నుండి వివిధ డివిజన్ మరియు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆదేశాలు జారీ చేసి ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు కార్తికేయ మిశ్రా సూచించారు. సుమారు 198 మంది అర్జీదారులు ప్రజావాణికి హాజరై తమ అర్జీలను సమస్యలను జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా, జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జునకు అందజేశారు. ఈ ప్రజావాణిలో భూసర్వే, పింఛన్లు, ఉద్యోగాలు, ఉపాధి, రేషన్ కార్డులు, ఇళ్ళు, ఎస్‌సి, బిసి కార్పొరేషన్ రుణాలు కావాలని అధిక సంఖ్యలో అర్జీలు రాగా, వాటిని సంబంధిత అధికారులకు అందజేసి, పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని కలక్టర్ వారికి ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అర్జీలు ఫ్యాక్స్ ద్వారా సంబంధిత ఆర్‌డిఓలు తహాశిల్దార్లు, ఎంపిడిఓలకు పంపి సత్వర చర్యలు చేపట్టాలని కలక్టర్ వారని ఆశ్రయించారు. అనంతరం కలక్టరేట్ క్రింది భాగంలో వికలాంగుల నుండి అర్జీలు స్వీకరించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విభాగానికి కలక్టర్ కార్తికేయ మిశ్రా స్వయంగా వెళ్ళి వికలాంగుల నుండి అర్జీలను స్వీకరించారు.

యానాంకుచెందిన బొంగరాల రాధా కుమారి, అయినవిల్లి మండలం కొండుకుదురు గ్రామానికి చెందిన యాళ్ళ కృష్ణమూర్తి వద్ద 2012లో 2.92 ఎకరాలు డాక్యుమెంట్ నెం.3207లో కొనుగోలు చేసి సాధారణ క్రియ అగ్రిమెంటు చేయించుకున్నామని సదరు భూమికి పట్టాదారు పాసు పుస్తకం జారీ కొరకు తహాశిల్దార్‌కు దరఖాస్తు చేసామని కలక్టర్‌కు తెలుపగా, అమలాపురం ఆర్‌డిఓను పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేయాలని సంబంధిత తహాశిల్దార్‌కు ఆదేశాలు ఇవ్వాలని కలక్టరు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆదేశించారు. కాకినాడ తూర ంగికి చెందిన యాసరపు సీతమ్మ భర్త సింహాచలం తనకు గల నాలుగు సెంట్లు, ఒక సెంటు భూమి డాక్యుమెంట్లను , పన్ను చెల్లించిన రశీదులు చూస్తానని యాసరపు భేతాళుడు తీసుకొని భూమి, ఇల్లు ఆక్రమించుకొని ఇంట్లో నుండి కొట్టి తరిమివేసారని న్యాయం చేయాలని కలక్టరును కోరగా వెంటనే విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని జాయింట్ కలక్టర్-2కు ఆయన ఆదేశించారు . శంఖవరం మండలం మండపం గ్రామంలో అమ్మవారి జాతర జరిగే స్థలంను ఒక వ్యక్తి ఆక్రమించి ఇల్లు కట్టుకొంటున్నారని ఈ నెల 20వ తేదీన అర్జీ పెట్టానని సంబంధిత గ్రామస్తుడు కలక్టర్‌ను కలవగా శంఖవరం తహాశిల్దార్‌తో కలక్టరు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా మాట్లాడి విషయం తెలుపగా ఆ స్థలంను ఎవరూ ఆక్రమించ లేదని తమ స్థలంలోనే యజమాని ఇల్లు కట్టుకుంటున్నారని తహాశిల్దారు కలక్టర్‌కు తెలిపారు. అర్జీదారుని మీ వద్దకు పంపిస్తున్నామని పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని సంబంధిత తహాశిల్దారుకు కలక్టరు ఆదేశించారు. ఫిర్యాదులో నిజం లేక పోతే ఫిర్యాదుదారు పై తగు చర్య తీసుకొంటామని వెంటనే వెళ్ళి తహాశిల్దార్‌ను కలవాలని కలక్టరు అర్జీదారుని ఆదేశించారు. రాజమహేంద్రవరం కు చెందిన కొత్తపల్లి సత్యన్నారాయణ ఆస్తికి సంబంధించిన విషయం పరిష్కారంనకు కలక్టరుకు ఫిర్యాదు చేయగా, సంబంధిత సబ్ కలక్టర్‌ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా అర్జీదారుని వివరాలు తెలియజేసి , విచారణ,సత్వర పరిష్కారంకు చర్యలు చేపట్టాలన అలాగే అర్జీదారుని సబ్ కలక్టరుని కలవాలని తగు ఆదేశాలు జారీ చేసారు. కోటనందూరు మండలం కె.ఇ.చిన్నయ్యపాలెం గ్రామంకు చెందిన అంకిరెడ్డి అప్పల నాయుడు సర్వే నెం.200/3, 220/3 ల 2.08 ఎకరాల మెరకు భూమి స్వాధీన హక్కు భుక్తంతో పన్ను చెల్లిస్తున్నానని ఈ నెల 14వ తేదీన కొరప్రోలు నాగరత్నం సర్వేయర్లను తీసుకొని వచ్చి అతని భూమి మూడు అడుగులు నా భూమిలో కలిసి ఉంటుదని అంటున్నాడని విచారణ జరిపి న్యాయ ం చేయాలని జాయింట్ కలక్టరును కోరగా పెద్దాపురం ఆర్‌డిఓను విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని జేసి ఆదేశించారు. రంగంపేట మండలం మర్రిపూడి గ్రామానికి చెందిన మందపల్లి అబ్బులు ,తదితర ఎస్‌సి రైతులు తమ పొలాల్లో పట్టు పురుగు పెంపకాన్ని ఉపయోగ మలబరీ తోటలు పెంచుతున్నామని 2001 నుండి 2016 వరకు పాత బోరుతో వ్యవసాయం చేస్తున్నామని, ఎస్‌సి కార్పొరేషన్ వారు క్రొత్త బోరు వేస్తామన్నారని, ఉన్న పాత బోరు నీరు పలివెల వీరయ్య మందపల్లి రాయుడు తదితరులు ఇవ్వడం లేదని జేసి కి తెలుపగా ఎస్‌సి కార్పొరేషన్ ఇడి ని పరిశీలించి తగు చర్యలు చేపట్టవల్సినదిగా జేసి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జేసి-2 జే.రాధాకృష్ణమూర్తి, డిఆర్‌ఓ ఎం.జితేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )